సాక్షి
నిజామాబాద్
ఆదివారం । 21 । మే । 2023



ఒకే పని.. మూడు శిలాఫలకాలు

కమ్మర్ పల్లి నుంచి తడపాకల్ వరకు రోడ్డుకు మూడు శిలాఫలకాలు వేశారు. 16 కిలోమీటర్ల రోడ్డు వేస్తున్నారు.

- 8లో ▸



పసుపు పంటను..

డొంకేశ్వర్ మండలంలోని రైతులు పసుపు పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు వైపు అడుగులేస్తున్నారు.

- 10లో ▸

వాతావరణం

గరిష్టం/కనిష్టం
41.9 /28.3

ఉదయం నుంచే ఎండ తీవ్రత పెరుగుతుంది. వడగాలులు వీయవచ్చు. మధ్యాహ్నం తర్వాత ఆకాశం మేఘావృతం కావొచ్చు. సాయంత్రం వాతావరణం చల్లబడుతుంది.

న్యూస్‌రీల్

సిల్వర్ స్క్రీన్‌పై ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల ప్రదర్శన



నిజామాబాద్‌నాగారం: జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టాటా ఐపీఎల్ సౌజన్యంతో శనివారం బిగ్ సిల్వర్ స్క్రీన్‌పై కంఠేశ్వర్‌లోని ఉమెన్స్ కళాశాల మైదానంలో లైవ్ మ్యాచ్‌లను అభిమానులు తిలకించేలా ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఢిల్లీ క్యాపిటల్ వర్సెస్ చెన్నయ్ సూపర్‌కింగ్, సాయంత్రం కలకత్తా నైట్ రైడర్స్ వర్సెస్ లక్నో సూపర్స్ మ్యాచ్‌లను నగరంలోని యువకులు, క్రీడాకారులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై చూశారు. నిర్వాహకులు ప్రత్యేకంగా లక్కీ డ్రా తీసి టీషర్ట్‌లను అందజేశారు. క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రసేన్ రెడ్డి, కార్యదర్శి వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ స్పార్క్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: 10వ తరగతిలో 7.0 కంటే ఎక్కువ జీపీఏ వచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఈ ఏడాది కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిణి శశికళ ఒక ప్రకటనలో కోరారు. ఎంసెట్ ప్రత్యేక శిక్షణకు సైతం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత గల విద్యార్థులు ఈనెల 22నుంచి జూన్ 3వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు మొబైల్ ఫోన్ ద్వారా వారికి సమాచారం అందిస్తామన్నారు. ఎంపికైన విద్యార్థులు జూన్ 9న తమ సర్టిఫికేట్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

గడువు పొడగింపు

నిజామాబాద్‌అర్బన్: డీఎడ్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఈనెల 24వరకు పొడగించినట్లు డైట్ ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జూన్ ఒకటిన ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇందూరు ఐటీ హబ్‌కు ఎనిమిది కంపెనీలు



నిజామాబాద్ నాగారం: నిజామాబాద్ ఐటీ హబ్‌లో కార్యకలాపాలు ఏర్పాటు చేసేందుకు 8 ఐటీ కంపెనీల ప్రతినిధులు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయని గ్లోబల్ ఎన్నారై కోఆర్డినేటర్ మహేశ్ బిగాల తెలిపారు. ఈ ఒప్పందాల ఫలితంగా తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటి ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. పరోక్షంగా వేల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయన్నారు. రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటి కంపెనీలను తీసుకువెళ్లాలని సంకల్పంతో కేటీఆర్, అమెరికా పర్యటనలో భాగంగా జరిగిన సమావేశంలో 100 కంపెనీల సీఈవోలతో భేటీ అయ్యారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ద్వితీయ శ్రేణి పట్టణాల్లో ఐటీ పరిశ్రమ అభివృద్ధికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఇక్కడ ఉన్న అనుకూలతలు, తాము కల్పించిన మౌలిక వసతులపై మాట్లాడారు. ఇప్పటికే వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్‌లలో ఐటీ టవర్లను ప్రారంభించుకున్నామన్నారు. త్వరలోనే సిద్దిపేట, నిజామాబాద్, నల్గొండలోనూ ఐటీ టవర్ల నిర్మాణం పూర్తి కాబోతుందన్నారు. దీంతోపాటు ఆదిలాబాద్‌లోనూ మరొక ఐటీ టవర్ నిర్మిస్తున్నామన్నారు. ఈ సమావేశం అనంతరం మహేశ్ బిగాల మాట్లాడారు. ప్రతినిధులు చేపూరి, విజయ్ రంగినేని, ఐటీ, పరిశ్రమల శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజ, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్స్ అండ్ ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, చీఫ్ రిలేషన్స్ ఆఫీసర్ అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ఆల్‌టైం రికార్డ్!

- పది గ్రాములకు రూ.63 వేలు

సాక్షి, కామారెడ్డి : బంగారం ధర ఆల్‌టైం రికార్డ్ సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనంత ధర పలుకుతోంది. పది గ్రాముల బంగారం ధర రూ. 63 వేలకు చేరింది. గడచిన రెండు నెలల కాలంగా బంగారం ధర రూ. 62 వేల పైన నడుస్తూ వచ్చింది. శనివారం ఒక్కసారిగా ధర రూ.63 వేలకు చేరడంతో బులియన్ వర్గాలు షాక్‌కు గురయ్యాయి. పెళ్లిళ్ల సీజన్ కావడంతో కొనుగోలుదారులు కూడా కొంత ఆందోళనకు గురయ్యారు.



భీంపల్లిలో సైకిల్ షికారు చేస్తూ పిల్లలు

పచ్చీసు : బండపల్లిలో నానమ్మ భాగ్యమ్మతో పిల్లలు



ఆట, పాటలతో ఆనందం..

ఈ చిత్రాల్లో వీరివీరి గుమ్మడి పండు, పచ్చీసు ఆటలు ఆడుతూ కనిపిస్తున్న పిల్లలు వేసవి సెలవులను నానమ్మ ఇంటి వద్ద ఆనందంగా గడిపేస్తున్నారు. బండపల్లి గ్రామానికి సర్పంచ్ అయిన భాగ్యమ్మ కూడా మనవరాళ్లు, మనవళ్లతో కలిసి ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా చాలా గ్రామాల్లో వేసవి సెలవులకు నానమ్మ, అమ్మమ్మ ఇళ్లకు పిల్లలు చేరుకున్నారు. నానమ్మ, అమ్మమ్మలతో అష్టచెమ్మ ఇతర ఇంటి పట్టు ఆటలు ఆడుతున్నారు. ఈ ఆటలే కాకుండా పిల్లలు గ్రామాల్లో కోతికొమ్మచ్చి, గోలీలాట, చిర్రగొనే ఆటలు ఆడుతున్నారు. దొంగా పోలీసు.. ఇలా రకరకాల ఆటలలో నిమగ్నమైపోతున్నారు.



వీరివీరి గుమ్మడి పండు..

పల్లె ఒడిలో వేసవి విడిది!

ఊరంతా ఉరకలేస్తూ..

- సెలవులలో ఊళ్లకు చేరిన పిల్లలు
- నానమ్మ, అమ్మమ్మలతో ఆటాపాట
- పొలాలు, చెరువు గట్ల వెంట పరుగులు
- అందరి ఆప్యాయతలు పొందుతున్న చిన్నారులు

వేసవి సెలవుల్లో పల్లెలు పిల్లలతో సందడిగా మారాయి. అమ్మమ్మ ఇంటికో, నానమ్మ ఇంటికో వచ్చిన పిల్లలంతా సరదాగా ఊరిని చుట్టేస్తున్నారు. పెద్దవాళ్లు పిల్లల్ని వెంటబెట్టుకుని అందరి ఇళ్లకు తీసుకువెళ్లి పరిచయం చేస్తున్నారు. పొలాల దగ్గరకి, చెరువు గట్టుకు తీసుకెళ్లి అక్కడి వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. పిల్లలు పల్లెల్లో దొరికే ప్రేమను పొందుతున్నారు. మట్టి వాసన తెలుసుకుంటున్నారు. కొందరు పిల్లలైతే ఆవులు, బర్రెల వెంట పరుగులు తీస్తున్నారు. పాలు ఎలా పితుకుతారో కూడా ఆసక్తిగా చూస్తున్నారు. మనవలు, మనవరాళ్లు రావడంతో నానమ్మ, తాత, అమ్మమ్మలు సైతం కొత్త ఉత్సాహంతో వారికి రోజూ ఏదో ఒకటి తినిపించాలని ఉబలాటపడటం కనిపిస్తోంది. మామిడి పండ్ల సీజన్ కావడంతో తోటల వద్దకు తీసుకువెళ్లి పండ్లను తినిపిస్తున్నారు. అల్లనేరేడు, జామపండ్ల రుచి చూపిస్తున్నారు. పల్లెల్లో ప్రకృతి సిద్ధంగా లభించే పండ్లను తింటూ పిల్లలూ ఎంజాయ్ చేస్తున్నారు. – సాక్షి, కామారెడ్డి

సండే స్పెషల్

వేసవి సెలవులంటే పిల్లలకు పండగే.. ఏడాదంతా పుస్తకాలతో కుస్తీపట్టిన వారికి సెలవుల్లో సరదాగా గడపడానికి అవకాశం ఏర్పడుతుంది. సెలవుల కోసం వేసవి ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తారనడంలో అతిశయోక్తి లేదు. నానమ్మ, అమ్మమ్మ ఊళ్లకు వెళ్లి అక్కడ వాళ్లతో ఆడి, పాడి ఆనందంగా గుడుపుతారు. ఎన్నో విషయాలూ నేర్చుకుంటారు. సెలవులు వస్తే చాలు చాలా కుటుంబాల్లో కొడుకులు, కూతుళ్ల పిల్లలతో పాటు బంధువుల పిల్లలంతా చేరుకోవడంతో ఇళ్లన్నీ సందడిగా మారుతాయి. కుటుంబ మూలాల్లోకి వెళ్లడంతో పిల్లలకు పెద్దల ప్రేమ, ఆ ప్యాయత, అనుబంధాలు తెలుస్తాయి. పిల్లలకు బంధువులు కూడా తెలియకుండా పోతున్న పరిస్థితుల్లో కొందరు సెలవుల్లో తమ పిల్లల్ని ఊళ్లకు పంపిస్తున్నారు.

- పట్టణాలు, నగరాల్లో కార్పొరేట్ చదువుల ప్రభావంతో పిల్లల నిత్య జీవితం కూడా పెద్దల లాగే యాంత్రికంగా మారిపోయింది. చదువు కోసం పొద్దున్నే నిద్ర లేవడం, స్నానం చేసి నాలుగు ముద్దలు తిని స్కూలు/కాలేజీలకు పరుగులు తీయాలి. సాయంత్రం రాగానే ట్యూషన్లు, హోమ్ వర్క్.... ఇలా రెస్టే లేని పరిస్థితులతో సెలవులు వారికి ఎంతో ఊరటనిస్తాయి.
- పట్టణాలు/నగరాలకు వలసవెళ్లిన చాలా మంది ఇంటి ముఖం చూడడం లేదు. దీంతో వారి పిల్లలకు రక్త సంబంధీకులు కూడా తెలియడం లేదు. కొన్ని కుటుంబాల్లో నానమ్మ, తాత కూడా తెలియని పరిస్థితులు ఉన్నాయి. వీరంతా వేసవి సెలవుల్లో పల్లెలకు చేరితే చిన్నాన్న, పెద్దనాన్న కుంటుంబాలు, మామయ్యలతో అనుబంధాలు ఏర్పడుతాయి.



ఆరుగొండలో లక్ష్మి ఒడిలో మనవళ్లు



బిచ్కుందలో మేనమామతో చెస్ ఆడుతున్న అబ్దుల్ రేయాన్



రైతునగర్‌లో కోతికొమ్మచ్చి ఆడుతూ..



లింగంపేటలో క్యారమ్ ఆడుతూ..

అమ్మమ్మ ఇంటికి వచ్చాను..

నేను హైదరాబాద్‌లో చదువుతాను. సమ్మర్ హాలిడేస్ రావడంతో అమ్మమ్మ ఊరు బిచ్కుందకు వచ్చాను. మా మామ ఫారుక్‌తో రోజూ చెస్ ఆడుతున్నాను. ఇక్కడ చుట్టుపక్కల వాళ్ల పిల్లలతోనూ ఎంజాయ్ చేస్తాను. సెలవులు అయ్యేదాక ఇక్కడే ఉంటాను. ఎంతో హ్యాపీగా సెలవులు గడుపుతాను.

–అబ్దుల్ రేయాన్, బిచ్కుంద

రకరకాల ఆటలు ఆడుతున్నాం..



మేం నిజామాబాద్‌లో ఉంటాం. సెలవులు రావడంతో అమ్మమ్మ ఊరైన బసన్నపల్లికి వచ్చాము. బంధువుల పిల్లలతో కలిసి రకరకాల ఆటలు ఆడుకుంటాం. పొలాల దగ్గరకు వెళ్లి వస్తాం. ప్రతి ఏడాది వేసవి సెలవులకు అమ్మమ్మ ఇంటికి వస్తాం. వారం, పది రోజులు తప్పకుండా ఉండి ఎంతో ఎంజాయ్ చేస్తాం.

–రుచితారెడ్డి, బసన్నపల్లి, రాజంపేట మండలం

స్నేహితులతో ఆనందంగా..



నేను సదాశివనగర్ మండలంలో ప్రైవేటు స్కూల్ హాస్టల్‌లో ఉండి చదువుకుంటాను. పరీక్షలు కాగానే మా ఊరికి వచ్చేశాను. నా స్నేహితులు కూడా ఇతర ప్రాంతాల్లో చదువుతున్నారు. వారు కూడా ఊరికి వచ్చేశారు. స్నేహితులతో పొద్దున, సాయంత్రం వాలీబాల్, ఫుట్‌బాల్ ఆటలు ఆడుతున్నాను. మస్తు ఎంజాయ్ చేస్తున్నాము. సెలవులు వస్తే చాలు ఇంటికి చేరుకుంటాను. ఎంతో ఆనందంగా గడుపుతాను.

–ఏనుగు రోహిత్, ఎర్రపహడ్, తాడ్వాయి మండలం



రైతునగర్‌లో చెట్టుపై నుంచి తెంపుకున్న మామిడి పండ్లను తింటున్న పిల్లలు

సెలవులొస్తే నానమ్మ దగ్గరికి..



నేను మా అమ్మా, నాన్న, తమ్ముడితో కలిసి హైదరాబాద్‌లో ఉంటాము. సెలవులు రాగానే బండపల్లిలో నానమ్మ దగ్గరికి వచ్చేస్తాం. నానమ్మతో కలిసి పిల్లలందరం రకరకాల ఆటలు ఆడుతాం. మా నానమ్మ భాగ్యమ్మ గ్రామానికి సర్పంచ్‌గా ఉన్నారు. అయినా మేం వచ్చామంటే చాలు మాతోనే ఎక్కువ సమయం గడుపుతారు. రకరకాల ఆటలు ఆడుతాం. వివిధ రకాల వంటలు చేయించుకుని తింటాం. నానమ్మతో కలిసి ఊళ్లో ఆడిన ఆటలు, చేసిన అల్లరి జీవితాంతం గుర్తుండిపోతాయి.

-వర్తికారెడ్డి, బండపల్లి, పిట్లం మండలం



బసన్నపల్లిలో షటిల్ ఆడుతూ..

ఊరంతా కలియ తిరుగుతాం..




నేను హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో కార్పొరేట్ పాఠశాలలో చదువుకుంటున్నాను. సెలవులు రాగానే ఇంటికి వచ్చేశాను. స్నేహితులతో కలిసి ఊరంతా కలియతిరుగుతున్నాము. పొలాల దగ్గరికి, కాలువల దగ్గరికి వెళ్లాం. మంజీర నదికి కూడా వెళ్లి నీటిలో ఆడుకున్నాం. ఇంటి దగ్గర అందరితో కలిసి ఆడుకుంటూ ఎంజాయ్ చేస్తాం. మామిడి పండ్ల సీజన్ కావడంతో పండ్లు కోసుకుని తిన్నాం.

-సిరిగిరి సాన్వి, రైతునగర్, బీర్కూర్ మండలం

నగరంలో బీజేపీ ర్యాలీ ఉద్రిక్తం

- జాతీయ జెండాను అవమానించిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని ప్రదర్శన : అడ్డుకున్న పోలీసులు
- పాత గంజ్ నుంచి బస్టాండ్ వరకు తోపులాట



బీజేపీ శ్రేణులు, పోలీసుల మధ్య తోపులాట



ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా తదితరులు

ఖలీల్‌వాడి: జాతీయ జెండాను అవమానించిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలో శనివారం బీజేపీ అర్బన్ శాఖ చేపట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. పోలీస్ కమిషనరేట్ వరకు ర్యాలీ నిర్వహించి సీపీ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చేందుకు బీజేపీ శ్రేణులు మొదట నిర్ణయించారు. ఈ సందర్భంగా పాత గంజ్‌లోని ధన్‌పాల్ సూర్యనారాయణ ఇంటి నుంచి ర్యాలీగా బయలుదేరిన బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. వీరి మధ్య తోపులాట జరిగింది. బస్టాండ్ వరకు పోలీసులు, బీజేపీ ర్యాలీని అడ్డుకుంటూ వచ్చారు. బస్టాండ్ వద్ద పోలీసులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణతో పాటు, కార్పొరేటర్లు, కార్యకర్తలను వ్యాన్‌లో ఎక్కించి 4వ టౌన్ పీఎస్‌కు తరలించారు. సీపీ కార్యాలయం వద్ద టౌన్ సీఐ వెంకట నారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, కార్పొరేటర్ న్యాలం రాజు ఏసీపీ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

శాంతియుతంగా వెళ్తే అరెస్ట్ చేస్తారా

ఇందూరులో శుక్రవారం జాతీయ జెండాకు అవమానం జరిగిన ఘటనపై సీపీ ఆఫీస్‌లోని అడిషనల్ సీపీకి వినతిపత్రం ఇచ్చేందుకు శాంతియుతంగా వెళ్తున్న బీజేపీ శ్రేణులను అరెస్ట్ చేయడం సరైందని కాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని 4వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. జాతీయ జెండాను తగలబెట్టేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై దేశద్రోహం కేసు పెట్టాలని 1వ టౌన్ ఎస్‌హెచ్‌వో ఫిర్యాదు ఇస్తే నిర్లక్ష్యం చేశారన్నారు. జిల్లా కేంద్రం ఉగ్రవాదులకు అడ్డాగా మారిందన్నారు. ఎమ్మెల్యే బిగాల ఓట్ల కోసం దొంగ ఆధార్ జారీ చేయడాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఏసీపీ కిరణ్‌కుమార్ 4వ టౌన్‌కు రావడంతో ఆయనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ లింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్స్ గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, పంచారెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- వ్యవసాయ, పోలీసు శాఖల తనిఖీలు
- స్టాక్ రాకముందే తనిఖీలపై విమర్శలు



డొంకేశ్వర్‌లో సీడ్స్ దుకాణంలో తనిఖీలు

డొంకేశ్వర్ (ఆర్మూర్) : జిల్లా వ్యాప్తంగా విత్తనాలు తయారు చేసే కేంద్రాలు, విక్రయించే దుకాణాలలో శనివారం వ్యవసాయ, పోలీసు శాఖలు సంయుక్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించాయి. నకిలీ విత్తనాలను అరికట్టే దిశగా జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, పోలీసులు మండలాల్లోని సీడ్ దుకాణాల్లో విత్తనాలను పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, షాపులను సీజ్ చేసేందుకు కూడా వెనుకాడబోమని డీలర్లను హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు తప్పక నిర్వహించాలని, విత్తనాలు విక్రయించిన సమయంలో రైతు పేరు, ఫోన్ నంబరు నమోదు చేసుకుని సంతకం కూడా తీసుకోవాలని సూచించారు. రైతులు కూడా ఆధీకృత డీలర్ల వద్దే విత్తనాలు కొనాలని, ఏమైనా అనుమానాలుంటే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 5లక్షల ఎకరాల పైచిలుకు పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో 4లక్షల ఎకరాలకు పైగా వరి, సుమారు 60వేల ఎకరాల్లో సోయా సాగవుతుందని అంచనా ఉంది. వరి, సోయా, పత్తి, మిర్చి విత్తనాలు నకిలీవి మార్కెట్‌లోకి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు, వ్యవసాయాధికారులతో సీడ్స్ దుకాణాల్లో ముందస్తు తనిఖీలను చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా విత్తనాలు విక్రయించే దుకాణాలు 578 ఉండగా, 75 విత్తన తయారీ కేంద్రాలున్నాయి. తొలిరోజు వ్యవసాయ, పోలీసు శాఖలు కలిసి 186 విత్తన దుకాణాల్లో తనిఖీలు జరిపారు. అయితే, ఖరీఫ్ సీజన్‌కు అవసరమయ్యే విత్తనాలు ఇంకా దుకాణాల్లోకి రాలేదు. దీంతో విత్తనాలను పరిశీలించడానికి అధికారులకు అవకాశం లేకుండా పోయింది. అధికారులు చేపట్టిన తనిఖీల్లో ఒక్క సీడ్ దుకాణంలో కూడా నకిలీ విత్తనాలు లభించలేదు.

త్వరలో జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ టీం..



నకిలీ విత్తనాలు లేని జిల్లాగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలతో వ్యవసాయ, పోలీసు శాఖలు కలిసి తనిఖీలు చేపట్టడం జరిగింది. త్వరలో జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ టీంను కలెక్టర్ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఒక ఏసీపీ స్థాయి పోలీసు అధికారి, విత్తన ధ్రువీకరణ సంస్థ అధికారి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారు. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినవారిపై కఠిన చర్యలుంటా యి.

– ఆర్ తిరుమల ప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి

క్లుప్తంగా

చట్టాలపై పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు అవగాహన



ఖలీల్‌వాడి: నగరంలో శనివారం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీ నర్సయ్య, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని కోర్టులో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. భారత సాక్ష్యాలు, ఆధారాలు సేకరించే విధానం 65–బి గురించి వివరించారు. కోర్టులో నేరస్తులకు శిక్ష పడేటట్లు నూతన సుప్రీంకోర్టు తీర్పులు సేకరించి కోర్టులో దాఖలు చేయాలని వివరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవిరాజ్, రాజ్ గోపాల్‌గౌడ్, కవితారెడ్డి, ఆవారి రమేష్, శేషు, నిమ్మ దామోదర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ సిటీ: దుర్గాభాయి దేశ్‌ముఖ్, ప్రభుత్వ ఉమెన్స్ పాలిటెక్నిక్ కళాశాల హైదరాబాద్‌లో ప్రవేశం పొందాలనుకునే అనాథలు, ఇతర నిరాశ్రయులైన పిల్లలు, బాలల గృహాల పిల్లలు, అక్రమ రవాణాకు గురైన పిల్లల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహిళా, శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ కో ఆర్డినేటర్ విజయలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు బాలసదనము, శిశుగృహ, ఒకటవ అంతస్తు, అయ్యప్ప గుడి దగ్గర సుభాష్‌నగర్ నిజామాబాద్‌లో ఈ నెలా 30లోపు సమర్పించాలని కోరారు.

ఒకే పని.. మూడు శిలాఫలకాలు..







తాళ్ల రాంపూర్‌లో శంకుస్థాపన చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి (ఫైల్).. తడపాకల్‌లో ఏర్పాటు చేసిన శిలాఫలకం.. ఉప్లూర్ గ్రామంలో..

- కమ్మర్‌పల్లి – తడపాకల్ మధ్య బీటీ రోడ్డు పునరుద్ధరణ
- మూడుచోట్ల శంకుస్థాపనలు నిర్వహించిన ఆర్‌అండ్‌బీ శాఖ

మోర్తాడ్(బాల్కొండ): ఒకే పనికి మూడు చోట్ల శిలాఫలకాలు వేయించిన రోడ్లు, భవనాల శాఖపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వృథా ఖర్చులు తగ్గించి ప్రజా ధనంను పరిరక్షించాల్సిన అధికారులే అవసరం లేకున్నా శిలాఫలకాల కోసం ఇష్టారాజ్యంగా ఖర్చు పెడుతుండటంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమైతున్నాయి. కమ్మర్‌పల్లి మండల కేంద్రం నుంచి తడపాకల్ వరకు 16కిలోమీటర్ల పొడువునా బీటీ రోడ్డుకు పునరుద్ధరణ పనుల కోసం ప్రభుత్వం రూ.6.43 కోట్లు కేటాయించారు. పనుల ప్రారంభం కోసం తడపాకల్, తాళ్లరాంపూర్, ఉప్లూర్‌ల వద్ద రోడ్లు భవనాల శాఖ శిలాఫలకాలను ఏర్పాటు చేయించింది. ఇటీవల మంత్రి ప్రశాంత్‌రెడ్డి రోడ్డు పనులకు మూడు చోట్ల భూమిపూజ నిర్వహించారు. కానీ ఒకే పనికి మూడు చోట్ల శంకుస్థాపనల కార్యక్రమం నిర్వహించడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

ఒక్కో శిలాఫలకం సుమారు రూ.20వేలు!

సాధారణంగా రోడ్డు పునరుద్ధరణ పనుల కోసం ఎలాంటి శిలాఫలకాలను ఏర్పాటు చేయించరు. ఒక వేళ చేయించాల్సి వచ్చినా మూడు చోట్ల ఎందుకనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ప్రతి శిలాఫలకానికి సుమారరు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు ఖర్చు చేసి ఉంటారని సమాచారం. ఆర్‌అండ్‌బీ శాఖ విచ్చలవిడి ఖర్చులను తగ్గించుకుని రోడ్లను బాగు చేసే పనిపై దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా జాతీయ రహదారి 63నుంచి 44ను కలిపే దొన్కల్, ధర్మోరా, శెట్‌పల్లి, రెంజర్ల రోడ్డు పునరుద్దరణ పనులు ఇటీవల ప్రారంభించారు. ఈ పనులకు సంబంధించి రెండు చోట్ల శిలాఫలకాలు ఏర్పాటు చేయించడం గమనార్హం. ఒకే పనికి ఎక్కువ శిలాఫలకాలను వేయించి నిధులు వృథా చేసిన అంశంపై రోడ్లు, భవనాల శాఖ అధికారులను 'సాక్షి' వివరణ కోసం సంప్రదించగా దీనిపై సమాధానం చెప్పడానికి ఆసక్తి చూపలేదు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వృథా ఖర్చులకు అడ్డుకట్ట వేయాలని, పనులపై దృష్టి పెట్టాలని పలువురు సూచిస్తున్నారు.

మహిళా సమ్మాన్ సేవింగ్స్‌తో అధిక వడ్డీ

- నిజామాబాద్ సౌత్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ (పోస్ట్స్) సంతోష్



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): కేంద్ర ప్రభుత్వం 2023–24 కేంద్ర బడ్జెట్‌లో దేశంలోని నారీశక్తి కోసం 'మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్– 2023' పథకం ప్రకటించింది. నిజామాబాద్ సౌత్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ (పోస్ట్స్) సంతోష్ కుమార్ శనివారం పథకంపై 'సాక్షి'తో తెలిపిన వివరాలు ఇలా.. మహిళలు, ఆడపిల్లలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన కొత్త పథకం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్. ఈ పథకంలో చేరిన వారికి ఇతర వాటిలో కంటే అత్యధిక వడ్డీ లభిస్తుంది. 18 సంవత్సరాలు నిండిన మహిళలు, యువతుల పేరు మీద సంరక్షకులు ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. ఈ ఖాతాలో కనిష్ఠంగా రూ. 1000, గరిష్ఠంగా రూ. 2,00,000ల వరకు జమ చేయవచ్చు. గరిష్ఠ విలువ దాటకుండా ప్రతి 3 నెలల వ్యవధితో ఎన్ని ఖాతాలైనా ప్రారంభించవచ్చు. ఈ పథకంలో చేరిన వారికి యేటా 7.5 శాతం వడ్డీ లభిస్తుంది. ఖాతా కాల వ్యవధి 2 సంవత్సరాలు. ఒక సంవత్సరం తరువాత 40 శాతం వరకు పాక్షికంగా ఉపసంహరణ చేసుకొనే సౌకర్యం ఉంటుంది. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా 6 నెలల తరువాత 5.5శాతం వడ్డీతో ఖాతాను ఎప్పుడైనా క్లోజ్ చేసుకోవచ్చు. ఈ పథకం మొదలైన నెలరోజుల్లోనే నిజామాబాద్ జిల్లాలో 2వేలకు పైగా ఖాతాలు తెరిచారు. రెండు సంవత్సరాల కాలవ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు మరి ఏ ఇతర బ్యాంక్/సంస్థ కంటే ఎక్కువ వడ్డీ పోస్టాఫీస్ అందిస్తుంది. గ్రామాల్లో పోస్టల్ సిబ్బంది అవగాహన కల్పించడం వల్ల చాలా మంది మహిళలు మహిళా సమ్మాన్ ఖాతాలను తెరిచేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆధార్‌కార్డు, పాన్ కార్డ్, మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో సమీపంలోని హెడ్ పోస్టాఫీసు/సబ్ పోస్టాఫీసు /బ్రాంచ్ పోస్టాఫీసులలో ఎక్కడైనా ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. అత్యధిక వడ్డీ లభించే మహిళా సమ్మాన్ పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సంతోష్ కుమార్ కోరుతున్నారు.

బీజేపీతోనే ఓబీసీల అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ

సుభాష్‌నగర్: రాష్ట్రంలో కులవృత్తులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ ఆరోపించారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీతోనే ఓబీసీల సంక్షేమం సాధ్యమౌతుందని, ఇటీవల జరిగిన ఓబీసీ సమ్మేళనంలో అనేక అంశాలపై చర్చించామని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓబీసీలు, ఎంబీసీలను కేవలం ఓటుబ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని, ఆ పార్టీలకు సరైన సమయంలో గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. ఎన్‌డీఏ హయాంలో రాష్ట్రంలో 24 మినీ, మెగా లెదర్ పార్కులు ఏర్పాటుచేసి, 2.56 లక్షల మందికి ఉపాధి కల్పించాలని మంజూరు చేస్తే, ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. లెదర్ పార్కుకు ఇచ్చిన స్థలాలు కూడా కొన్నిచోట్ల కబ్జా, కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న బీఆర్ఎస్ ప్రభుత్వం లెదర్ పార్కుల ఏర్పాటుపై ఎందుకు దృష్టిసారించలేదని ప్రశ్నించారు. చేనేత రంగానికి కేంద్రం అనేక విధాలుగా ప్రోత్సహిస్తోందని, మంత్రి కేటీఆర్ మాత్రం సబ్సిడీలు ఎత్తేశారని గుర్తుచేశారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చి ఆత్మవిశ్వాసం కల్పించకుండా.. ఆత్మగౌరవ భవనాల పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, గద్దె దించడానికి సమాయత్తమౌతున్నారని తెలిపారు. నాయకులు యెండల సుధాకర్, భరత్ భూషణ్, స్వామి యాదవ్, నారాయణ యాదవ్, శీల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రైతులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి

నందిపేట్(ఆర్మూర్): పంటలు నష్టపోయిన రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. హాథ్‌సేహాథ్ జోడోయాత్రలో భాగంగా శనివారం నందిపేట మండల కేంద్రంలో పర్యటించారు. ఈసందర్భంగా కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు కూలీ డబ్బులు రావడం లేదన్నారు. పంట నష్టం జరిగినా నష్టపరిహారం ప్రకటనలకు పరిమితమయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. 2024 లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 2 లక్షల రుణమాఫీ, గృహనిర్మాణం కోసం రూ. 5 లక్షలు, నిరుద్యోగ భృతి రూ.3016, గ్యాస్ సిలిండర్ రూ. 500కు ఇస్తామని హామీలు ఇచ్చారు. నాయకులు ఇంద్రుడు, గంగారెడ్డి, పోశెట్టి, మహిపాల్, సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్‌పల్లిని అన్నిరంగాల్లో తీర్చిదిద్దాలి



నర్సింగ్‌పల్లిలో మాట్లాడుతున్న నాగభూషణం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నర్సింగ్‌పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సీఆర్‌డీ స్టేట్ కో–ఆర్డినేటర్ నాగభూషణం సూచించారు. మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ.. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే అవకాశమున్న నాలుగు గ్రామాలను జిల్లాలో ఎంపిక చేశామని, అందులో నర్సింగ్ పల్లి ఒకటని తెలిపారు. పారిశుధ్యం, చెత్తాచెదారం సేకరణ, పరిసరాలు పరిశుభ్రం, మరుగుదొడ్ల వినియోగం, వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం, తదితర విభాగాల్లో తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చేనెల 15లోపు అన్నిరంగాల్లో తీర్చిదిద్దితే ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి చేపట్టిన అభివృద్ధిని రాష్ట్రమంతటా చూపుతామని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు చేపట్టిన పనులు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రత్యేక పారిశుధ్యం కార్యక్రమం రోజువారి వివరాలపై ఆరా తీశారు. ఎంపీడీవో లింగం, ఎంపీవో ఇక్బాల్, ఉప సర్పంచ్ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.



సాక్షి సండే క్లాసిఫైడ్స్

SERVICES

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9310515624, 8800496710 [DA-36266]

OLD AGE HOME

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్యం, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036/62811272 24. [H-781615]

CHANGE OF NAME

■ I, LOKA ARUNA (Old Name) Jakranpally, Hence Changed my Name as LOKA MANJULA, W/o. LOKA JALAM GANDHI (New Name). [Z-799483]

REAL ESTATE

FLAT FOR SALE

■ LAUNCHING OFFER: రూ. 3లక్షలకే 18 లక్షల విలువ గల 1050Sft. గల 2BHK Flat సొంతం చేసుకోండి. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి Temple నుండి 28కి.మీ. మాత్రమే. ఫోన్: 9948525151, 6262838353 మార్కెటింగ్ కు ఏజెంట్లు కావలెను. [HA-3219]

LEASE / RENT

■ కండ్లకోయ బైపాస్ రోడ్ సమీపంలో ఇండస్ట్రియల్ షెడ్ (30x48) లీజుకు ఇవ్వబడును & 2 లేబర్ రూంలు & 32 H.P. కరెంటు సదుపాయం కలదు. Cell: 94404 99958. [Z-772236]

■ NZB న్యాల్‌కల్ రోడ్ RTC 2వ డిపో దగ్గర (15x20) విస్తీర్ణం గల బిల్డింగ్ గోడౌన్ కొరకు అద్దెకు ఇవ్వబడును. 9346645151. [Z-799482]

WANTED

■ Wanted Pre-Primary, Primary & High school English Medium Teachers for all Subjects Cell: 6303448220, 9848990533. [Z-799453]

■ Wanted Teachers to teach I to V Maths, EVS, English, VI to X English. Salary Negotiable. Interview: 22 & 23/05/2023 Vehicle Facility for staff from NZB. Sri Sai high school, Kanjar. Beside NZB. Cell: 9989448828. [Z-799468]

■ Wanted Graduates / PG Teachers to teach Primary & high school for all subjects. English fluency must Cont. Immediately with Resume. Ph:9393065123, 9059589770 [Z-799475]

■ Wanted all subjects teachers for Pre-Primary & Primary (Nursery to 5th), PET & Computer Programming teacher for BBC High School, Sai nagar 3, Varni Road, NZB. Ph:9440476854. [Z-799476]

■ Wanted all subjects teachers for Primary Section & High School. Walk - in - interview tomorrow by 10 a.m. Scholars High School, Rajeevnagar colony, Janmabhoomi Road, Dubba, Nizamabad. Ph:9346530427. [Z-799477]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్–3, దోస్త్ డ్రైవర్లు–3, హెల్పర్లు–5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ☏ 90300 44646. [B-1165937]

■ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 16000/-, రూం ఫ్రీ, భోజనం 18 రూ॥ సంప్ర॥ 9553008933, 8464835928. [Y-784364]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును.జీతం: 15000+ఇన్సెంటివ్స్.ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371 684 [G-786333]

■ అనుభవం గల ఫోటోషాప్ డిజైనర్ & ఫ్లెక్స్ ప్రింటింగ్ ఆపరేటర్ జీతం : 15K-25K చిన్న ఫ్లెక్స్ ప్రింటింగ్, అశోక్‌నగర్, Hyd. 9848234571. [HA-93088]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-797521]

■ హైదరాబాద్‌లో పెట్రోల్ బంకులో పనిచేయుటకు Exp./ సేల్స్ మ్యాన్, హెల్పర్ కావలెను. మంచి జీతం: R.P. రోడ్, Sec-bad & బోయిన్‌పల్లిలో కావలెను. ఫోన్ : 6301138273, 8008082516. [H-778993]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 16K–18K, ఏజెంట్ కమిషన్ 6K. ఫోన్:9640258899. [H-793430]

■ Wanted Qualified English Speaking Math, Teacher, 15000 Per Month. A.Y. English Medium School, Kambotlapalem, W.G.dt. Andhra Pradesh. Ph. 9347658390. send resume to: ftwm_1999@yahoo.com [P-861]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
నిజామాబాద్
CONTACT: 9492010949

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్రైం కార్నర్

బైక్ అదుపుతప్పి కార్మికుడి మృతి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం కాలూర్ గ్రామంలో బైక్ అదపు తప్పి సఫాయి కార్మికుడు మృతిచెందినట్లు ఎస్సై లింబాద్రి శనివారం తెలిపారు. వివరాలు ఇలా.. కాలూర్ గ్రామానికి చెందిన సరికల గోపికృష్ణ(30) గ్రామంలో సఫాయి పనులు చేస్తుంటాడు. ఇతనికి భార్య గౌతమి, ముగ్గురు ఆడపిల్లలు, రెండు నెలలు వయస్సు గల కుమారుడు ఉన్నారు. గోపికృష్ణ శుక్రవారం రాత్రి బైక్‌పై నిజామాబాద్ నుంచి కాలూర్‌కు వస్తుండగా ఖానాపూర్ చౌరస్తా సమీపంలో బైక్ అదుపుతప్పడంతో కిందపడి పోయాడు. ఈ ఘటనలో అతని తలకు తీవ్రంగా గాయాలై, అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై లింబాద్రి ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్య గౌతమి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గోపికృష్ణ మృతితో కుటుంబ రోడ్డున పడింది. భార్య గౌతమికి మున్సిపల్ కార్పొరేషన్‌లో తగిన ఉద్యోగం ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ..

దోమకొండ: మండల కేంద్రానికి చెందిన లోలపు విజయ(48) అనే మహిళ శనివారం ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు ఏఎస్ఐ సుబ్రమణ్యాచారి తెలిపారు. మృతిరాలి భర్త రవి గతంలోనే చనిపోగా, కూతురు రమ్యకు వివాహం చేసి, అల్లుడు పరశురాములును ఇల్లరికం తీసుకువచ్చింది. కాగా మృతురాలి కూతురు రమ్య గత పదిహేను రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లింది. శనివారం తల్లి మరణవార్త తెలుసుకుని రాగా, తన భర్త తరచూ తన తల్లితో గొడవ పడేవాడని, అతడే తన తల్లిని ఉరివేసి చంపిఉంటాడని రమ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. మద్యం తాగవద్దని హెచ్చరించేదని, దీంతో అతడే ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసి ఉంటాడని పేర్కొంది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి అల్లుడు పరశురాములును పోలీస్ కస్టడిలో ఉంచినట్లు వివరించారు.

ఈతకు వెళ్లిన బాలుడు..





రేవంత్ (ఫైల్).. మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

కమ్మర్‌పల్లి: ఓ బాలుడు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటి మునిగి మృతి చెందిన ఘటన మండలంలోని అమీర్‌నగర్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు చౌట్‌పల్లి గ్రామానికి చెందిన గడ్డం రేవంత్(18) అనే బాలుడు ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు. శనివారం సాయంత్రం తన స్నేహితులతో కలిసి అమీర్‌నగర్ వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. ఈత కొట్టడానికి బావిలోకి దిగాడు. ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడు. స్నేహితులు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా.. వారు బావి వద్దకు చేరుకొని నీటిలో మునిగిపోయిన రేవంత్‌ను బయటకు తీశారు. అప్పటికే రేవంత్ మృతి చెందాడు. మృతుడి తండ్రి ధర్మేంధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు



పిట్లం(జుక్కల్): మండల కేంద్రం శివారులోని సంతుదాబా వద్ద గల జాతీయ రహదారిపై బైక్ అదుపుతప్పి ఓ యువకుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా.. మండలంలోని పారేడ్‌పల్లి గ్రామానికి చెందిన రమేష్ శుక్రవారం రాత్రి పిట్లంకు వైపు వస్తుండగా పిట్లం శివారులోని సంతు దాబా వద్ద జాతీయ రహదారిపై బైక్ అదపు తప్పి కింద పడిపోయాడు. ప్రమాదంలో రమేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో అతనిని హైవే సిబ్బంది చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో పిట్లం ప్రభుత్వ ఆస్పత్రికు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం బాన్సువాడ ఆస్పత్రికి తరలించారు.

గుండెపోటుతో ఇద్దరి మృతి



షమియుద్దీన్(ఫైల్)

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి పశువైద్యశాలలో వెటర్నరీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షమియుద్దీన్ శుక్రవారం అర్ధరాత్రి బోధన్‌లోని తన స్వగృహంలో గుండెపోటుతో మృతిచెందా డు. అతనికి భార్య, ఒక కూతురు ఉన్నారు.



చాకలి లక్ష్మణ్ (ఫైల్)

పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలంలోని వడ్లం గ్రామానికి చెందిన చాకలి లక్ష్మణ్(21) గుండె పోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా.. లక్ష్మణ్ శుక్రవారం నిజాంసాగర్ మండలంలోని హసెడు గ్రామంలోగల బంధువుల ఇంటికి వెళ్లాడు. అక్కడ అతడికి గుండెపోటు రావడంతో వెంటనే ఎల్లారెడ్డి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

షుగర్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

–ఐదుగురికి గాయాలు

సదాశివనగర్(ఎల్లారెడిడ్డి): మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. బాయిలర్ వద్ద వెల్డింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో అక్కడ పని చేస్తున్న శంకర్, అంబర్‌సింగ్, దేవయ్యలకు గాయాలయ్యాయి. తప్పించుకునే ప్రయత్నంలోనే గాయాలపాలయ్యారు. అలాగే అక్కడే వాటర్ ప్రెషింగ్ చేసే చోట దొందడి కుమార్, రమేశ్‌లకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కార్మికులు అప్రమత్తం కాకుంటే పెను ప్రమాదం సంభవించేదని బాధితులు పేర్కొన్నారు.

అనారోగ్యం కారణంతో వృద్ధుడి ఆత్మహత్య

కామారెడ్డి టౌన్: అనారోగ్య కారణంతో ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కామారెడ్డి మండలంలోని టేక్రియాల్ గ్రామంలో చోటుచేసుకుంది. దేవునిపల్లి ఎస్సై ప్రసాద్ తెలిపిన ప్రకారం వివరా లు ఇలా.. టేక్రియాల్‌కు చెందిన రైతు దూలం పోచయ్య(65)కు మూడు సంవత్సరాల నుంచి కాళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకి తీవ్ర అనారోగ్యంతో అవస్థలు పడుతున్నాడు. ఎన్నిసార్లు ఆస్పత్రుల్లో చికిత్స పొందినా నయం కాలేదు. ఈనెల 18న పోచయ్య ఇంటి నుంచి బయటకు వెళ్లగా.. 20న టేక్రియాల్ శివారులోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద శవమై కనిపించాడు. అ నారోగ్యం కారణంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి కుమా రుడు దూలం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నగరంలో మళ్లీ కత్తిపోట్లు !

ఖలీల్‌వాడి: నగరంలోని బోధన్ రోడ్డు బస్టాండ్ సమీపంలో ఆహ్మదీపురా కాలనీకి చెందిన యువకుడిపై ఒకరు కత్తితో దాడి చేసినట్లు తెలిసింది. ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కత్తిపోట్ల ఘటన పోలీసుల దృష్టికి వెళ్లడంతో అక్కడే కేసు కాకుండా కాంప్రమైజ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గాయపడిన వ్యక్తిని అస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈవిషయమై ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబును వివరణ కోరగా కత్తితో దాడి చేసినట్లు ఫోన్ వచ్చిందని, ఫిర్యాదు అందలేదన్నారు.

తాళం వేసిన మూడిళ్లలో చోరీ

భీమ్‌గల్: మండలంలోని ముచ్కూర్ గ్రామంలో దుండుగులు బీభత్సం సృష్టించారు. తాళం వేసిన మూడు ఇళ్లల్లో శుక్రవారం అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారు.ఎస్సై రాజ్‌భరత్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా.. గ్రామంలోని ఏగోల గీతేశ్వర్‌గౌడ్, శనిగరం నవీన్‌రెడ్డి, పత్రి సుదర్శన్‌కు చెందిన ఇళ్లలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళాలు పగుల కొట్టి 10 తులాల బంగారం, 76 తులాల వెండి, కొంత నగదును ఎత్తుకెళ్లారు. బాధి తుల ఫిర్యాదుతో శనివారం పోలీసులు ఘటన స లానికి చేరుకొని,వివరాలు సేకరించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కామారెడ్డి బస్టాండ్‌లో..

కామారెడ్డి క్రైమ్: కామారెడ్డి బస్టాండ్‌లో శనివారం రాత్రి ఓ మహిళ బస్సు ఎక్కుతుండగా పర్సు చోరీకి గురైంది. వివరాలు ఇలా.. నిజామాబాద్‌కు చెందిన సుహాసిని అనే మహిళ కామారెడ్డికి వచ్చి తిరిగి నిజామాబాద్‌కు వెళ్లేందుకు బస్టాండుకు వచ్చింది. రద్దీ ఎక్కువగా ఉండడంతో బస్సు ఎక్కి క్రమంలో గుర్తు తెలియని దుండగులు ఆమె బ్యాగులో నుంచి పర్సు కాజేశారు. దీంతో అందులోని మూడున్నర తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. కొద్దిసేపటికి చోరీని గుర్తించి, పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు అక్కడకు చేరుకొని విచారణ జరిపారు.

ఇసుక వాహనాల పట్టివేత

రుద్రూర్: పోతంగల్ శివారులో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు వాహనాలను శనివారం పోలీసులు పట్టుకున్నారు. వీటిని కోటగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రతిరోజు రాత్రి ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం పోలీసులకు అందగా.. ఈమేరకు వారు నిఘా ఉంచగా, వాహనాలు పట్టుబడ్డాయి.

పేకాడుతున్న ఐదుగురి రెస్ట్

మద్నూర్(జుక్కల్): మండలంలోని లచ్చన్ గ్రామ శివారులో పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై కృష్ణారెడ్డి శనివారం తెలిపారు. వారి వద్ద గల రూ.6,360 నగదు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైన పేకాట ఆడితే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

స్పాట్ వాల్యుయేషన్ పేమెంట్ చెల్లించాలి

ఆర్మూర్: ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్ చేసిన అధ్యాపకులకు అందాల్సిన డబ్బులను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసు రాష్ట్ర ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. గత నెల ఏప్రిల్ 21 వరకు స్పాట్ వాల్యూయేషన్ ముగిసినప్పటికీ నేటికీ డబ్బులు చెల్లించకపోవడం సరైంది కాదన్నారు. ఔట్‌సోర్సింగ్, గెస్ట్ లెక్చరర్లుగా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులకు వేతనాల చెల్లింపులోనే మొండిచేయి ప్రదర్శిస్తున్న సమయంలో స్పాట్ వాల్యూయేషన్ డబ్బులు సైతం రాకపోవడంతో వారు ఇబ్బందులనెదుర్కొంటున్నారన్నారు. వెంటనే వారికి డబ్బులను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు.

స్వర్ణకార సంఘం ఎన్నికపై గొడవ

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని స్వర్ణకార సంఘం వద్ద స్వర్ణకార సంఘం, బంగారు దుకాణాల వ్యాపారులు, బంగారం అభరణాల తయారీదారులు రెండు వర్గాలు సంఘ ఎన్నికల విషయమై గొడవపడ్డారు. శుక్రవారం రాత్రి ఈ సంఘటన చోటు చేసుకుంది. రెండు వర్గాల వారు దాడులు చేసుకోవడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వారిని సముదాయించారు. దాడిలో వ్యాపారులకు గాయలు కావడంతో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్సలు పొందారు. రెండు వర్గాలు ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలిసింది.

పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి



బోధన్‌రూరల్(బోధన్): గ్రామాల్లో పారిశుధ్యంపై అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి జయసుద పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆమె పర్యటించారు. ప్రత్యేక పరిశుధ్య వారోత్సవాల్లో భాగంగా ఊట్‌పల్లి, అమ్దాపూర్, బెల్లాల్ ఫాం గ్రామ పంచాయతీల్లో పర్యటించి పనులను పరిశీలించారు. ఎంపీవో మధుకర్ ఉన్నారు.